# ఊరూరా.. చేరికల జోరు..



బీఆర్ఎస్ పార్టీలో చేరిన చించోడు గ్రామస్తులు

**బీఆర్ఎస్‌లో చేరిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు**

**సీఎం కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులవుతున్న జనం**

**అన్ని వర్గాలకు సమప్రాధాన్యం కల్పిస్తున్న సర్కార్**

**ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్‌లో చేరికల జోరు కొనసాగుతున్నది. మంగళవారం పలు మండలాల్లో బీఆర్ఎస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ ఫలాలకు ఆకర్షితులై.., వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పార్టీలో చేరారు. బీఆర్ఎస్ పాలనలోనే గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాయని, సీఎం కేసీఆర్ అన్ని వర్గాలకు లబ్ధిచేకూర్చేలా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని పార్టీలో చేరిన పలువురు పేర్కొన్నారు.**

## బీఆర్ఎస్ గెలుపు ఖాయం

**పార్టీలో చేరిన చించోడు గ్రామస్తులు**

షాద్‌నగర్, అక్టోబర్17: బీఆర్ఎస్ గెలుపు, షాద్‌నగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి వై. అంజయ్యయాదవ్ గెలుపును ఎవరూ ఆపలేరని ఫరూఖ్‌నగర్ మండలం చించోడు గ్రామ బీఆర్ఎస్ నాయకులు అన్నారు. మంగళవారం షాద్‌నగర్ పట్టణంలో బీఆర్ఎస్ యువ నాయకుడు మురళీకృష్ణ సమక్షంలో చించోడు గ్రామానికి చెందిన సుమారు 60 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా మాట్లాడారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో జరుగుతున్న సంక్షేమ పథకాలు మన దేశానికే ఆదర్శమన్నారు. బీఆర్ఎస్ పాలనలోనే గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాయన్నారు. కార్యక్రమంలో దామోదర్, వెంకట్‌రెడ్డి, సలీంలతో పాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**పార్టీలో చేరిన చింతకుంట తండా సర్పంచ్**

చౌదరిగూడ మండలం చింతకుంట తండా సర్పంచ్ హరినాయక్ తిరిగి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆయన ఒక్క రోజు గడవక ముందే తిరిగి ఎమ్మెల్యే వై. అంజయ్యయాదవ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే వై. అంజయ్యయాదవ్ సహకారంతో గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, ఆయన నాయకత్వంలోనే గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయనే భావనతో బీఆర్ఎస్‌లో తిరిగి చేరామని హరినాయక్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల మోసపూరిత మాటలను నమ్మొద్దని కోరారు.



ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన చింతకుంటతండా సర్పంచ్ హరినాయక్



ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన వివిధ పార్టీల కార్యకర్తలు

## బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి : ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి

మంచాల, అక్టోబర్ 17: రాష్ట్ర అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మంచాల మండలం ఆరుట్ల, తాళ్లపల్లిగూడ గ్రామాల చెందిన 50మంది వివిధ పార్టీల కార్యకర్తలు ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు పార్టీలో తగిన గుర్తింపు ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు చీరాల రమేశ్, ఎంపీపీ నర్మద, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు రాము, మహేందర్, చిందం రఘుపతి, చిందం జంగయ్య, కందాల శ్రీశైలం ఉన్నారు.

## కులకచర్ల మండల కేంద్రంలో 500 మంది..




వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న పరిగి ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

కులకచర్ల, అక్టోబర్ 17 : కులకచర్ల మండల కేంద్రంలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల శంఖారావం, కార్యకర్తల సమావేశానికి వివిధ గ్రామాల నుంచి భారీ సంఖ్యలో కార్యకర్తలు హాజరుకాగా, మండల పరిధిలోని కులకచర్ల, చౌడాపూర్ మండలాల అడవివెంకటాపూర్, ముజాహిద్‌పూర్, కులకచర్ల, దాస్యానాయక్‌తండాల నుంచి 500మంది బీఆర్ఎస్ కార్యకర్తలు ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి సమక్షంలో చేరారు. బీఆర్ఎస్ పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు

**ఎమ్మెల్యే కాలె యాదయ్య సమక్షంలో గులాబీ కండువాలు కప్పుకున్న బీజేపీ, కాంగ్రెస్ నాయకులు**



ఎమ్మెల్యే కాలె యాదయ్య సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ మండల ఉపాధ్యక్షుడు, దేవునిఎర్రవల్లి నాయకులు

చేవెళ్లరూరల్, అక్టోబర్ 17 : చేవెళ్ల మండల పరిధిలోని దేవునిఎర్రవల్లి గ్రామానికి చెందిన 70 మంది బీజేపీ నాయకులు బీఆర్ఎస్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు ఎదిరె రాములు, బీఆర్ఎస్ నాయకులు విఠల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కాలె యాదయ్య సమక్షంలో పార్టీలో చేరారు. బీజేపీ నుంచి బీఆర్ఎస్ చేరిన వారిలో బీజేపీ మండల ఉపాధ్యక్షుడు రంగారెడ్డి, కరికె సతీష్, కావలి మహేందర్, మంగలి శివ ఉన్నారు. మండల పరిధిలోని అంతారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు సర్పంచ్ సులోచనాఅంజన్‌గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కాలె యాదయ్య సమక్షంలో పార్టీ కండువాలు కప్పుకున్నారు. కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన వారిలో కురుమ సంఘం గ్రామ అధ్యక్షుడు అల్లి రవికిషోర్, ఆలూర్ గ్రామీణ బ్యాంక్ సొసైటీ డైరెక్టర్ ఆంజనేయులు, దయాకర్ ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యాదయ్య మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీతోనే అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, సీఎం కేసీఆర్ ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. సీఎం కేసీఆర్ చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలు గులాబీ గూటికి చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మిట్ట వెంకట రంగారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్, బీఆర్ఎస్ మండల బీసీసెల్ అధ్యక్షుడు రాములు, బీఆర్ఎస్ నాయకులు రమణారెడ్డి, కృష్ణారెడ్డి, కౌకుంట్ల రైతుబంధు సమితి అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, సర్పంచ్‌లు మాణిక్యరెడ్డి, వెంకటేశంగుప్తా, విజయలక్ష్మినర్సింహులు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శ్యామలయ్య, ఎదిరె అంజయ్య, బి.జంగయ్యగౌడ్ పాల్గొన్నారు.




**ధారూరు స్టేషన్ గ్రామంలో..**

ధారూరుస్టేషన్ గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా పలువురు కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఆనంద్ సమక్షంలో పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

-ధారూరు, అక్టోబర్17

## జోరుగా బీఆర్ఎస్‌లో చేరికలు

ఆమనగల్లు, అక్టోబర్ 17 : మున్సిపాలిటీలోని బీజేపీ, కాంగ్రెస్‌కు చెందిన 20 మంది బీఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సమక్షంలో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ నేనావత్ అనురాధ, ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ తోట గిరి యాదవ్, వైస్ ఎంపీపీ అనంతరెడ్డి, మండల అధ్యక్షుడు అర్జున్‌రావు, నారాయణ, ఎంపీటీసీ దోనాదుల కుమార్, బీఆర్ఎస్ మైనార్టీ విభాగం జిల్లా నాయకుడు సయ్యద్ ఖలీల్, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ కేశవులు, బీఆర్ఎస్ నాయకులు నిరంజన్ శ్రీనివాస్, గండికోట శంకర్, రఘు, రామకృష్ణ, రాములు, సాయిలు, సత్యం, భీమయ్య, యువజన విభాగం నాయకులు వెంకటేశ్, కొమ్ము ప్రసాద్, కిరణ్, చలిచీమల సతీశ్, రమేశ్, విక్రం, కంబాలపల్లి అల్లాజీ, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్